TG/TEL/25/A3731
# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-80 | పేజీలు:-4 | గురువారం 26-02-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## సోము వీర్రాజుపై బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం


2లో

- మండలిలో మంత్రి నారా లోకేశ్
- శాసనమండలిలో సోము వీర్రాజుపై బొత్స సత్యనారాయణ వ్యక్తిగత వ్యాఖ్యలు
- బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డ మంత్రి నారా లోకేశ్

# ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?

- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్
- గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ
- ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం
- రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం
- సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మిగతా.. 2లో

## 'మేం తట్టి లేపితేనే రివ్యూలా?'.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు



- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. ' మిగతా.. 2లో

## ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్


2లో

- 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్
- 16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్
- నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్
- దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో 127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

# జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు బ్రేక్

## నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం 2లో

- తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు
- కేంద్రం తేల్చాకే ఎన్నికలు





## చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం? కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు


2లో

- ఉత్తర కొరియాలో కిమ్ సోదరికి కీలక పదోన్నతి
- అధికారంపై పట్టు బిగిస్తున్న కిమ్ కుటుంబం

## చొక్కాలు విప్పడం కాదు.. మీ మంత్రి బాగోతాలే అసలైన నగ్నత్వం!..

- ప్రధానిపై రాహుల్ గాంధీ నిప్పులు
- అమెరికా డీల్‌తో దేశాన్ని అమ్మేశారు.. ఆ ఎప్‌స్టీన్ లింకులే సిగ్గుచేటన్న కాంగ్రెస్ ఎంపీ
- ప్రధాని 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత
- శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులని వ్యాఖ్య



ఢిల్లీ: ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని మోదీ 'నగ్న రాజకీయాలు' (నంగీ రాజ్‌నీతి) అని విమర్శించగా, దానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదునైన సమాధానం ఇచ్చారు. మిగతా.. 2లో

## హెరిటేజ్‌పై ఆరోపణలు... అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

- కల్తీ నెయ్యి వ్యవహారంలో హెరిటేజ్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాల వెల్లడి
- హెరిటేజ్ ప్రభుత్వానికి ఎలాంటి ఉత్పత్తులు సరఫరా చేయలేదని స్పష్టం
- భారతీ సిమెంట్స్‌పై ప్రస్తావన తెచ్చి గత ప్రభుత్వంపై ఎదురుదాడి
- హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు



అమరావతి: అసెంబ్లీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై లఘు చర్చ జరిగింది. తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌పై వస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో హెరిటేజ్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు దురుద్దేశపూర్వకంగా మిగతా.. 2లో

## కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం


2లో

- కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం
- కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

## "నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో తెలీదు.." ట్రంప్ భావోద్వేగం


2లో

- మార్-ఎ-లాగో ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు
- తనపై చాలామంది కన్నేశారంటూ నిర్వేదం

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
గురువారం 26-02-2026

## కోన సముందర్ పాఠశాల విద్యార్థులకు అభినందన సభ




కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా తీర్మాన్పల్లి లో జరిగిన సీఎం కప్పు లో భాగంగా నెట్ బల్ క్రీడాలో బాలికల విభాగంలో కోన సముందర్ పాఠశాల విద్యార్థులు జిల్లాలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. అలాగే పీ.ఎం. శ్రీ పాఠశాలలో జరిగిన నిజామాబాద్ జిల్లాలోని డి. ఎస్. ఏ. మైదానంలో జరిగిన కబ్బడి విభాగంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. గెలుపొందిన క్రీడాకా రులను కమ్మర్పల్లి మండల విద్యాధికారి ఎన్ . ఆంధ్రయ్య గారు గెలుపొందిన విద్యార్థి క్రీడాకారులను, ఇంతటి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బి. రమేష్ గౌడ్ ని అభినందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్, గెజిటెడ్ బషీరాబాద్ ప్రధానోపాధ్యాయులు కె. గంగాధర్, హాసకో త్తూర్ కృష్ణ కుమార్ , చౌట్పల్లి బంతిలాల్, కోన ససముందర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, గెలుపొందిన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

## జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కు విచ్చేసిన రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు





కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని శివారు ప్రాంతమైన, రాజన్న సిరిసిల్ల జిల్లా శివారు ప్రాంతంలో గల రుద్రంగి మండలం లోని మానాల గ్రామ పరిధిలో గల గుట్ట తండాలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలకు తాండవాసుల కోరిక మేరకు, టీజీ ఎం. డి.సి.చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు ముఖ్య అతిథిగా విచ్చేసి, తండా వాసుల గ్రామస్తుల సమక్షంలో, వేద పండితుల మంత్రోచ్చాల మధ్య జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపనలు గావించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపనలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సేవాలాల్ మహారాజ్ కు, జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు జరిపి, వేద పండితులచే తీర్థప్రసాదాలు తీసుకొని, సేవాలాల్ మహారాజ్, అమ్మవారి కృప కటాక్షాలు తండావాసులపై, గ్రామస్తులపై ఉండాలని, పాడిపంటలతో, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని వారు వేడుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యేకు, మాజీ ఎమ్మెల్యేకు, రాష్ట్ర చైర్మన్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు, గ్రామస్తులు ముఖ్య అతిథిగా విచ్చేసిన నేతలకు శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ముఖ్య నేతలు, నాయకులు అమ్మవారికి, సేవాలాల్ మహారాజ్ కి పట్టు వస్త్రాలు అందజేసి ప్రత్యేక పూజలు వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు







బాల్కొండ మండల **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని, పలు మండల కేంద్రాల్లో పలు వివాహ వేడుకల్లో టీజీఎండిసి రాష్ట్ర చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తోపాటు, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ పలు వివాహ వేడుకల కార్యక్రమాల్లో బుధవారం రోజున ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా మండలం రెంజల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజేశ్వర్ కుమారుడు రవితేజ వివాహానికి, వేల్పూర్ మండలం లోని అంక్సాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సుజిత్ రెడ్డి వివాహానికి, భీంగల్ మండల లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద బాలయ్య కూతురు భవాని, బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్పల్లి మండల శివారు ప్రాంతంలో గల రుద్రంగి మండలానికి చెందిన రూపుల నాయక్ తండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు కుమారుడి రఘుపతి వివాహ వేడుకలకు, వీరితో పాటు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీను మాజీ శాసనసభ్యులు సైతం ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరుల వివాహ వేడుకలను తిలకించి, నూతన వధూవరులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వారిని ఆశీర్వదించారు. వీరి వెంట బాల్కొండ నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## గుడిపాడు శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవశీ...!

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 9వ డివిజన్ గుడిపాడులో నూతనంగా పునర్నిర్మాణం జరిగిన శ్రీదేవి, గోదాదేవి సమేత శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ 5వ రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పూజారి సింహాద్రి కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక హోమ పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయం విశిష్టతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, 9వ డివిజన్ కార్పొరేటర్ చరపా శాంత, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, దంతేబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, ఆచార్యులు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, కొత్తా వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, మహీధర్, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, రేనాటి శ్రీనివాసరావు, సందు ప్రభాకర్, మాలోత్ కోటి నాయక్, చరపా పాపారావు, రాములు నాయక్, బ్యాంకు చారి, డిష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడి కూతురి పెళ్లిలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి



సలీం మిడ్జిల్ **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** మిడ్జిల్ మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కరుణాకర్ రెడ్డి కూతురి వివాహం కల్వకుర్తి ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించినారు. ఈ వివాహంలో మండల బి ఆర్ ఎస్ మాజీ జడ్పిటిసి హేమావతి బాల్రెడ్డి. మాజీ ఎంపీపీ దీపికా సుదర్శన్. గిరి నాయక్. వెలుగొండ శ్రీనివాస్ రెడ్డి. అయ్యప్ప రెడ్డి. పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహాలను ప్రారంభించిన సునీల్ రెడ్డి...





కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఎనుగందుల లత ప్రసాద్ అనే నిరుపేద లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారుల కోరిక మేరకు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఇందిరమ్మ ఇండ్లను సునీల్ కుమార్ రెడ్డి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం జరిపించుకున్న ఇందిరమ్మ నిరుపేద లబ్ధిదారుల దంపతులకు, కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభించిన అనంతరం ప్రతి ఇంటి లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు. ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని,వారి కళ్లలో ఆనందం కనిపిస్తుందని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిపించుకున్న నిరుపేద లబ్ధిదారులకు సునీల్ కుమార్ రెడ్డి గృహప్రవేశ లబ్ధిదారులకు పుట్టింటి బిడ్డ చీరలను అందించి ఆనందోత్సవాల మధ్య ఇందిరమ్మ నూతన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులను సైతం సంబరాల మధ్య గృహప్రవేశం పండగల జరుపుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ 3,500 ఇండ్లను నిర్మిస్తున్నామని, ఇంకా అర్హత కలిగిన పేద వారికి ఎన్నైనా ఇండ్లు మంజూరు చేస్తామని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు సుంకేట రవి, కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య,వైస్ చైర్మన్ బుచ్చన్న, టౌన్ ప్రెసిడెంట్ సల్లూరి గణేశ్, బుచ్చి మల్లయ్య, రాజేంద్ర ప్రసాద్,జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## విగ్రహాలు వద్దు ఉద్యోగాలు కావాలి

### ముఖ్యమంత్రికి నిరుద్యోగుల విజ్ఞప్తి..






బాల్కొండ మండల **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో విగ్రహాల పేరుట 50౼0 వేల కోట్లు తో విగ్రహాల ఏర్పాటు కాకుండా, నిరుద్యోగ సమస్యను తీర్చాలని, అలాగే తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులు, ఉద్యోగాలు రాకుండానే వయసు మితిమీరి పోతుందని, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి. సత్య గౌడ్, కార్యదర్శి జెనరల్ బి.ఆర్.నర్సింగరావు బుధవారం రోజున ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.

**తెలంగాణ తెచ్చుకుంది ఇందు కేనా ?**

నీళ్ళు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని,ఆశతో తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా, తెలంగాణ వ్యాప్తంగా వ్యాయమ నిరుద్యోగులు, రోడ్ల మీద కబడ్డీ, ఖో – ఖో, వాలీ బాల్, క్రీడలు ఆడి ఉద్యమాలు చేశారని వారన్నారు.గత బి.ఆర్.ఏస్ ప్రభుత్వంలో వ్యాయమ నిరుద్యోగు లను నియమించకుండ నిర్లక్ష్యం చేశారని, ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయమ విద్య డిప్లొమా చేసిన వారు 45,763 మంది ఉండగా, వ్యాయామంలో డిగ్రీ చేసిన వారు 32,765, వ్యాయామంలో పీ.జి చేసిన వారు 17,223 మంది నిరుద్యో గులుగా ఉన్నారని, వ్యాయమ నిరుద్యోగులు డిసెంబర్ నెలలో 21,231 మంది ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండానే పదవీ విరమణ అయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉమ్మడి రాష్ట్రంలోనే ఉద్యోగాలు....**

ఇది ఇలా ఉండగా 1984-85 లో మాజి ముఖ్య మంత్రి నందమూరి తరక రామా రావు హయంలో నెలకు 398/- కన్సాలిడేటెడ్ వేతనంతో, ప్రతి ప్రైమరీ,ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు, వ్యాయమ ఉపాద్యా యులు నియమించి, నాటి నిరుద్యోగ సమస్యను తీర్చగా, నేడు ఆనాటి ఉపాద్యాయులు ఎన్.టీ.ఆర్.ను దేవునిగా కొలుస్తున్నారని వారూ గుర్తు చేశారు.గత ఏం. ఎల్. ఏ ఎన్నికల హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పార్ట్ టైం కాంటాక్ట్ అవుట్సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ వాళ్లందర్నీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని,ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

**దుర్భర స్థితి లో డైట్ ఉద్యోగులు...**

రాష్ట్ర వ్యాప్తంగా డైట్ కళాశాలల్లో గెస్ట్ ఫాకల్టీ,కాంట్రాక్టుగ పనీ చేస్తున్న, గత ఎనిమిది నెలలుగా వేతనాలు లేకుండా పస్థు లుంటు న్నారాని, గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగుల్ని కాంట్రాక్టు విధానంలో నియమించాలని వి. సత్యగౌడ్, బి. ఆర్. నర్సింగ్ రావు ముఖ్య మంత్రిని కోరారు.గత బి.ఆర్. ఎస్.ముఖ్య మంత్రి హామీ ఇచ్చి, బి..ఆర్.ఎస్ ప్రభుత్వం కూడా మోసం చేసిందని వారు ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా పనీ చేస్తున్న డైట్ గెస్ట్ ఫాకల్టీ, ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు వయసు మీరు పోవటంతో, వేరే ఉద్యోగా లలో చేరే అవకాశం లేకుండా పోయే ప్రమాదం ఉందని,ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని, డైట్ కళాశాలలో గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగుల్ని,కాంట్రాక్టు విధానంలో కొనసాగించాలి అని వారు విజ్ఞప్తి చేశారు.

**ఇలా చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రైమరీ, ఉచ్చతర,ఉన్నత పాఠశాలలు, నెలకు రూ, 10,000/- జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో నెలకు రూ, 25,000/- డిగ్రీ మరియు "డైట్ కళాశాలల్లో " సబ్జెక్ట్ ఉపాధ్యా యులతో పాటు వ్యాయామ డైరెక్టర్లకు రూ, 50,000/- వరకు కన్సాలిడేటెడ్ వేతనంతో నిరుద్యోగ సబ్జెక్ట్ ఉపాధ్యాయు లతో పాటు వ్యాయామ డైరెక్టర్లు గా నియమిస్తే, రేవంత్ రెడ్డి సర్కారకు మంచి పేరు వస్తుందని వి.సత్యగౌడ్, నర్సింగ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కోరారు.

## జాతీయ పంచాయతీ అవార్డుల పోటీలో సీతంపేట గ్రామం ఎంపిక జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...!






భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** జాతీయ పంచాయతీ అవార్డులు 2023--24లో భాగంగా పచ్చదనం--పరిశుభ్రత విభాగంలో సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామం ఎంపిక కావడం జిల్లా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో సాధించిన పురోగతికి గుర్తింపుగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య చర్యలను సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, ఇంటింటి మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయ సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, బహిరంగ విసర్జనకు చేయరాదు అని గ్రామస్థులకు సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీలు ఎక్కడా మూసుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని, ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పురుషులు, మహిళలకు వేర్వేరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామంలో పచ్చదనం విస్తరించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు పెంచి ప్రతి వీధిలో ఖాళీ ప్రదేశాలలో, పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సీతంపేట గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.గ్రామ లైబ్రరీలో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల వెంట ఉన్న గుంటలను సరిచేయడానికి అవసరమైన రోలర్ను అందజేస్తామని హామీ ఇచ్చారు. బయోచార్ తయారీ చేసి వచ్చిన బొగ్గుని డ్రైనేజీలలో చల్లడం ద్వారా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంటాయి అని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.త్వరలో జాతీయ స్థాయి పరిశీలన బృందం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పరిరక్షణ, మౌలిక సదుపాయాల సంరక్షణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, శిక్షణ డి పి ఓ అనూష, ఎంపీడీవో అనురాధ, ఎంపీఓ శ్రీనివాస్, డిఎల్పిఓ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్...!





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,**ఫిబ్రవరి 25 నిజం న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తొలి రోజు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు . ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, పాల్వంచ లోని పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రతా పంపిణీ విధానం, అభ్యర్థుల తనిఖీ ప్రక్రియ, ఇన్విజిలేషన్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలను సమీక్షించి, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. జనరల్, వొకేషనల్ విభాగాలు కలిపి మొత్తం 9,685 విద్యార్థులు ఉండగా , అందులో 9,210 మంది పరీక్షలకు హాజరయ్యారని వెల్లడించారు. జనరల్ విభాగంలో 7,973 మందికి విద్యార్థులు ఉండగా , 7,683 మంది హాజరయ్యారు. వొకేషనల్ విభాగంలో 1,712 మంది ఉండగా, 1,527 మంది హాజరయ్యారు. మొత్తం 475 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.పరీక్షల సందర్భంగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అన్ని మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . తదుపరి రోజుల్లో నిర్వహించనున్న పరీక్షలు కూడా ఇదే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సుధీర్ బాబు నమ్మాడు.. ఈగోల వల్లే ఆ సినిమా సరిగ్గా తీయలేకపోయా: హర్షవర్ధన్

నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ తన మామా మశ్చీంద్ర మూవీ పరాజయానికి తన తప్పులే 80 శాతం కారణమని వెల్లడించారు. ఈగో క్లాషెస్, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలపై అవగాహన లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. తన తొలి చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ విడుదల కాలేదని, ఈ అనుభవాలు తనకు గుణపాఠాలని తెలిపారు. దర్శకుడు, నటుడు హర్షవర్ధన్ ఓ ఇంటర్వ్యూలో తన ఇటీవల విడుదలైన చిత్రం మామా మశ్చీంద్ర పరాజయం గురించి, అలాగే తనకు దర్శకుడిగా ఎదురైన సవాళ్లు, నేర్చుకున్న గుణపాఠాల గురించి వివరించారు. మామా మశ్చీంద్ర పరాజయానికి సుమారు 80 శాతం తన నిర్ణయాలే కారణమని ఆయన అంగీకరించారు. ఈగోలు, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మామా మశ్చీంద్రకు ముందు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే చిత్రానికి తాను దర్శకత్వం వహించినట్లు హర్షవర్ధన్ తెలిపారు. యాంకర్ శ్రీముఖి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రం 2018లోనే పూర్తయినప్పటికీ, నిర్మాతల సమస్యల కారణంగా ఇంకా విడుదల కాలేదని చెప్పారు. ఇది తన మొదటి దర్శకత్వ ప్రయత్నం అని, ఈ సినిమా ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని భావించినట్లు పేర్కొన్నారు. సుధీర్ బాబు మొదటి నుంచి తనపై నమ్మకంతో ఉన్నారని, దర్శకుడిగా తనకు అవకాశం ఇవ్వడానికి ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత పరిస్థితులు మారినప్పుడు, సుధీర్ బాబు శ్రీదేవి సోడా సెంటర్ చిత్రంలో నటిస్తున్న సమయంలో, హర్షవర్ధన్‌తో కలిసి ఒక ఎంటర్‌టైనర్ చేయాలనే ఆలోచనకు వచ్చారని వివరించారు. సుధీర్ బాబుకు కథ నచ్చడంతో, పెద్ద బడ్జెట్ సినిమాకు అవసరమైన బాధ్యతలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం తన తప్పు అని హర్షవర్ధన్ అంగీకరించారు. "ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా కన్విన్స్ చేయాలి, ఎంత ఎఫర్ట్ పెట్టాలి" అనే విషయాలపై తనకు అవగాహన లేకపోవడం వల్ల అనుకున్న విధంగా సినిమాను తీయలేకపోయానని పేర్కొన్నారు. సమస్యలు మొదట్లోనే తనకు తెలిసిపోయినా, ఓవర్‌కాన్ఫిడెన్స్‌తో ముందుకు వెళ్లడం, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, అజ్ఞానం వంటివి సినిమా పరాజయానికి దారితీశాయని ఆయన అన్నారు. పెద్ద నష్టం రాకముందే చిన్న నష్టంతో గుణపాఠాలు నేర్చుకోవడం మంచిదని, తన విషయంలో అదే జరిగిందని తెలిపారు. "రూ. 100 సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా? రూ. 10,000 కోట్లు సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా?" అనే ఉదాహరణతో చిన్న తప్పిదాల నుంచి నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తాను వేగంగా ఆలోచిస్తానని, తన వేగానికి అడ్డుపడితే అనుకున్నది పలచబడిపోతుందని, ఇది తన సమస్య అని హర్షవర్ధన్ పేర్కొన్నారు. నటుడిగా బిజీగా ఉన్నప్పటికీ, దర్శకుడిగా తన క్రాఫ్ట్‌ను నిరూపించుకోవాలనే తపనతోనే ఈ మార్గంలోకి వచ్చానని, ఈ అనుభవాలు తనకు మరింత పరిపక్వతను నేర్పాయని ముగించారు.

# ఆ సినిమా నాకు చాలా స్పెషల్.. కానీ ఆ పాత్ర అస్సలు నచ్చలేదు.. హీరోయిన్ సంగీత..





దక్షిణాదిలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో సంగీత ఒకరు. తక్కువ సమయంలోనే నటిగా అలరించి మెప్పించింది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సహాయ నటిగా అలరిస్తుంది. సంగీత అంటే ఠక్కున గుర్తొచ్చే చిత్రం ఖడ్గం. ఈ సినిమాలో అమాయకమైన నటనతో కట్టిపడేసింది. టాలీవుడ్ హీరోయిన్ సంగీత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సంగీత ఖడ్గం సినిమా తన కెరీర్‌లో అత్యంత కీలకమైన, మరచిపోలేని అనుభవాలను అందించిన చిత్రంగా పేర్కొన్నారు. ఈ సినిమా తన జీవితానికి, కెరీర్‌కు ఒక మలుపు అని ఆమె అన్నారు. ఖడ్గంలో తనకు ఎన్నో మంచి అనుభవాలు ఉన్నాయని, ఇదొకటి అని చెప్పడం కష్టం కానీ, ఈ సినిమా తన కెరీర్‌నే మార్చివేసిందని వివరించారు. షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుంటూ, అప్పటికి దర్శకుడు వంశీ తప్ప తనకు యూనిట్‌లో ఎవరూ తెలియదని సంగీత తెలిపారు. మేకప్ మ్యాన్ తన ముఖానికి పసుపు రంగు మేకప్‌ను, రోజ్ ఇక్కడ, జుట్టు నిటారుగా, జిడ్డుగా ఉండేలా చేశాడు అని, ఇది పూర్తిగా తప్పుగా ఉందని ఆమె అన్నారు. మేకప్ ఎప్పుడూ నటీనటులకు ప్లస్ అవ్వాలి కానీ, తనకు అది మైనస్ మైనస్ మైనస్ గా అనిపించిందని సంగీత పేర్కొన్నారు. మేకప్ పూర్తయ్యాక, అద్దంలో తనను తాను చూసుకోవడానికి కూడా సిగ్గుపడ్డానని, బయటకు వచ్చి షాట్ ఇవ్వడానికి భయపడి, వంశీని లోపలికి వచ్చి చూడమని కోరానని తెలిపారు. వంశీ వచ్చి, "అరే, బాగుందే. పర్‌ఫెక్ట్, ఫెంటాస్టిక్. అవుట్ ఆఫ్ ద వరల్డ్ యు ఆర్!" అని ప్రశంసించడంతో ఆమె ఆశ్చర్యపోయానని.. ఇది వంశీకి అలవాటైన మాటలని, ఆయన అద్భుతమైన ప్రశంసలతో వెంటనే షూటింగ్ ప్రారంభించమని చెప్పారని సంగీత గుర్తు చేసుకున్నారు. బయటకు వెళ్లిన తర్వాత యూనిట్ సభ్యులు "బాగుంది, బాగుంది" అని అన్నా, అక్కడి జనంలో కొందరు "వంశీకి పిచ్చి పట్టిందా? ఈ అమ్మాయిని వేశారేంటి? రవితేజ పక్కన ఈ అమ్మాయా?" అని గుసగుసలాడటం విన్నానని, ఆ మాటలు తన ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయని ఆమె చెప్పారు. సినిమా విడుదలైన తర్వాత కూడా తాను థియేటర్‌లో చూడలేదని, చెన్నైలో ఒక ప్రివ్యూ థియేటర్‌లో చూశానని, అప్పుడు కూడా సినిమా ప్రభావం తనకు పూర్తిగా అర్థం కాలేదని తెలిపారు. అయితే, ఖడ్గం విడుదలైన తర్వాత ఇక్కడ వచ్చిన స్పందన చూసి, సినిమా ఎంతటి విజయం సాధించిందో, ఎంతటి ప్రభావం చూపిందో తెలిసిందని సంగీత వివరించారు. అందుకు దర్శకుడు వంశీకి ఎల్లప్పుడూ ధన్యవాదాలు చెబుతానని అన్నారు. ఖడ్గంలో "ఒక్క ఛాన్స్" డైలాగ్ గురించి అడిగినప్పుడు, అది ఏడుస్తూ చెప్పాల్సిన సందర్భం అని, మళ్లీ చెప్పాలంటే కష్టం కానీ, చెప్పడానికి ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. నటిగా తన కెరీర్‌లో క్లాసికల్ డాన్స్‌తో కూడిన సినిమాలో నటించాలనే తన కల ఇంకా ఉందని, తాను ఇంకా నటిస్తున్నానని, జీవితం ఉందని పేర్కొన్నారు. ఈ అబ్బాయి చాలా మంచివాడు సినిమాలో ఒక చిన్న క్లాసికల్ డాన్సర్ పాత్ర చేసినా, అది డాన్స్ బేస్డ్ సినిమా కాదని సంగీత వివరించారు.

# సినిమాలో ఆయన కూడా ఉన్నాడు.. కానీ ఎడిటింగ్‌లో తీసేశాం.. ఆడియన్స్‌కు షాక్ ఇచ్చిన అనిల్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సంక్రాంతి కానుకగా విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ కూడా నటించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో దుమ్మురేపింది. సుమారు రూ. 400కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో మెగాస్టార్ వింటేజ్ లుక్ లో కనిపించి మెప్పించారు. మెగాస్టార్ వింటేజ్ లుక్స్ మాత్రమే కాదు ఆయన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో చిత్రయూనిట్ తో పాటు మెగా అభిమానులంతా ఆనందంలో తేలిపోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో దర్శకుడు అనిల్ రావిపూడి క్రేజ్ మరింత పెరిగిపోయింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఒక హీరో కోసం కథ రాసేటప్పుడు ఆయనపై పూర్తి ప్రేమ, అభిమానం ఉండాలని, అప్పుడే కథ సహజంగా, అద్భుతంగా వస్తుందని అన్నారు. చిరంజీవి లాంటి స్టార్ హీరో కోసం కథ రాసేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించానని ఆయన పేర్కొన్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలో హీరో ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. మొదట యాక్షన్ ఎపిసోడ్‌తో కథను ఓపెన్ చేయాలని అనుకోలేదని, బట్టలు ఆరేసుకునే వరప్రసాద్‌ను ఒక ఆంటీతో గొడవపడే సీన్‌తోనే పరిచయం చేయాలని ముందే అనుకున్నా.. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా యాక్షన్ ఓపెనింగ్ అనేది కామన్, దాన్ని బ్రేక్ చేసి ఒక సాధారణ విడాకులు తీసుకున్న భర్త దైనందిన జీవితాన్ని చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఆయన పాత్రను పరిచయం చేయాలనుకున్నా.. ఆ తర్వాత నుంచే చిరంజీవి గారి మాస్ యాంగిల్, హీరోయిజం ఎలివేట్ చేశామని అనిల్ తెలిపాడు. అంతేకాకుండా సినిమాలో ఎం.ఎం గణేష్‌తో చిత్రీకరించిన ఒక ఓ ఎపిసోడ్‌ను సినిమా నుంచి తొలగించినట్లు అనిల్ రావిపూడి తెలిపారు . రాసినప్పుడు, తీసినప్పుడు బాగానే అనిపించినా, ఎడిటింగ్ లో చూసినప్పుడు అది అనవసరంగా అనిపించిందని, కథా ఫ్లో డిస్టర్బ్ చేస్తోందని అనిపించింది. ఈ 6-7 నిమిషాల నిడివి గల సన్నివేశాన్ని తొలగించడం వల్ల సినిమాకు మంచి వేగం వచ్చిందని, చిరంజీవి గారు ఒక్కే అన్నారని అనిల్ తెలిపాడు. అలాగే సినిమా షూటింగ్ అంతా సజావుగా సాగిందని.. ప్రతిరోజు ఓ పండగలా జరిగిందని అనిల్ తెలిపాడు.

# రాధికకు ఆఫర్స్ రావడం లేదా.? లేక కావలనే బ్రేక్ తీసుకుంటుందా.?





నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది.

# కేకపెట్టించిన కుర్ర భామ.. పూజిత పొన్నాడ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా





కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.